


APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24




సంపుటి :9 సంచిక : 216 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 11-01-2023 బుధవారం పేజీలు :4 వెల : రూ.3/-

# అంగన్‌వాడీలలో నిరంతర పర్యవేక్షణ ఉండాలి : సీఎం జగన్



**అమరావతి :** మహిళా, శిశు సంక్షేమ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీలలో నాడు–నేడుపై సమీక్ష చేపట్టిన సీఎం.. దాదాపు రూ.1500 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందని.. మూడు విడతల్లో చేపట్టాలని ఆయన ఆదేశించారు. మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడాలన్నారు. పనుల్లో నాణ్యత ఉండాలని, చిన్నారులకు మంచి వాతావరణం అందించాలన్న సీఎం.. ప్రతి మండలంలో కూడా పనులు జరిగేలా మూడు విడతలకూ కార్యాచరణ చేయాలని సీఎం పేర్కొన్నారు.

"అంగన్‌వాడీలలో నిరంతర పర్యవేక్షణ ఉండాలి. పాలు, గుడ్లు లాంటి ఆహారం పంపిణీలో ఎలాంటి సమస్యలు ఉండకూడదు. వీటి పంపిణీపై సమగ్ర పర్యవేక్షణ, పరిశీలన ఉండాలి. సమగ్రమైన ఎస్ఓపీలు రూపొందించుకోవాలని, టెక్నాలజీ వాడుకోవాలి. పంపిణీలో ఎక్కడైనా లోపాలు ఉంటే కచ్చితంగా సంబంధిత వ్యక్తులను బాధ్యులు చేసి చర్యలు తీసుకోవాలి. సూపర్‌వైజర్లపైన కూడా పర్యవేక్షణ ఉండాలి" అని సీఎం జగన్ అన్నారు.

**సీడీపీఓ పోస్టుల భర్తీకి సీఎం గ్రీన్ సిగ్నల్:**

"స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీతో పాటు, పదోన్నతుల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. 63 సీడీపీఓ పోస్టుల భర్తీకి సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీటిని వీలైనంత త్వరగా భర్తీ చేయాలని ఆదేశించారు.

"నూటికి నూరుశాతం పిల్లలకు పాలు పంపిణీ కావాలి. అలాగే పిల్లలకు ఫ్లేవర్డ్ పాలు పంపిణీని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలి. మూడు నెలల తర్వాత పూర్తిస్థాయిలో ఫ్లేవర్డ్ మిల్క్ పంపిణీ కావాలి. ఈ మేరకు షెడ్యూల్ రూపొందించుకోవాలి. అంగన్‌వాడీలలో బోధనపైనా కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఉత్తమ బోధనలను అందుబాటులోకి తీసుకు రావాలి. అంగన్వాడీలలో స్మార్ట్ టీవీల ద్వారా డిజిటల్ పద్ధతుల్లో బోధనపై ఆలోచనలు చేసి, ప్రతిపాదనలు రూపొందించాలి" అని సీఎం సూచించారు.

"అంగన్వాడీల్లో పిల్లల ఆరోగ్య పరిస్థితులపై విలేజ్, వార్డు క్లినిక్స్ ద్వారా పరిశీలన చేయించాలి. వైద్య పరంగా ఎలాంటి చికిత్సలు అవసరమైనా ఆరోగ్యశ్రీని వినియోగించుకుని వారికి మెరుగైన వైద్యం అందించేలా చూడాలి. తల్లికానీ, బిడ్డకానీ.. ఎవరైనా రక్తహీనత, పౌష్టికాహారలోపం లాంటి సమస్యలతో బాధపడుతుంటే.. వాటిని నివారించడానికి సమగ్రమైన కార్యాచరణ ఉండాలి.

ఈ విషయంలో అంగన్‌వాడీలు, విలేజ్ క్లినిక్స్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ఇలాంటి సమస్యలు ఉన్నవారికి అందరితో పాటు ఇచ్చే ఆహారం, మందులు కాకుండా.. అదనంగా ఇస్తూ... వీరి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలి. దీనిపై ఎస్ఓపీలను తయారు చేయాలి. ఫిబ్రవరి 1 నుంచి దీన్ని అమలు చేయాలి. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో దీనికి పరిష్కారం చూపించాలి. తల్లులకు టేక్ హెూం రేషన్ విధానం పై ఆలోచన చేయాలి. దీని కోసం లోపాలకు తావులేని విధానాన్ని రూపొందించాలి" అని సీఎం అన్నారు.

"అంగన్‌వాడీలలోలను, ప్రభుత్వ బడులలో బలహీనవర్గాలకు చెందిన పిల్లలే అధికంగా ఉంటారు. ఈ వర్గాలకు చెందిన పిల్లలకు తోడుగా నిలబడాల్సిన అవసరం ఉంది. వారి పట్ల సానుకూల దృక్పథంతో పనిచేయాలి. 10– 12 ఏళ్ల వయస్సులో మంచి బోధన అందించడం ద్వారా ఉత్తమైన ఫలితాలు సాధించవచ్చన్న సీఎం. విద్య, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం తరహాలో మహిళ, శిశు సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేపట్టింది" అని సీఎం అన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఎ బాబు, పాఠశాల మౌలికవసతులశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, పౌరసరఫరాలశాఖ ఎండీ జీ వీరపాండ్యన్, మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ ఏ సిరి, మార్క్ ఫెడ్ ఎండీ రాహుల్ పాండే, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంక్రాంతి రద్దీ.. సికింద్రాబాద్- కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్:** సంక్రాంతి రద్దీ దృష్ట్యా ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. ఇప్పటికే వివిధ మార్గాల్లో ప్రత్యేక రైళ్లు నడుపుతున్న రైల్వే శాఖ.. తాజాగా సికింద్రాబాద్ – కాకినాడ టౌన్, కాకినాడ టౌన్– తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. జనవరి 12 నుంచి 14 వరకు ఈ ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. జనవరి 12న రాత్రి 7 గంటలకు సికింద్రాబాద్‌లో బయలు దేరిన ప్రత్యేక రైలు(07571) మరుసటి రోజు ఉదయం 6.45కి కాకినాడ టౌన్ చేరుకుంటుంది. 13వ తేదీ రాత్రి 9గంటలకు కాకినాడ టౌన్ నుంచి ప్రత్యేక రైలు (07573) బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. 14 వ తేదీ 8.25 గంటలకు ప్రత్యేక రైలు (07574) తిరుపతి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.30గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది.

# రాజధాని అంశంపై ఏపీ ప్రభుత్వం పిటిషన్

## - ప్రతివాదులకు సుప్రీం నోటీసులు



**ఢిల్లీ :** రాజధాని అమరావతి అంశంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ప్రతివాదులైన రైతులు, వివిధ పార్టీల నేతలు, మంత్రులు, పలువురు అధికారులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈనెల 31లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ సూచించింది.

# 'రష్యా ఉన్మాదానికి.. అక్కడ ఎవరూ మిగల్లేదు'

**కీవ్ :** కొన్నాళ్లుగా ఉక్రెయిన్ యుద్ధ రంగంలో దారుణంగా దెబ్బతింటోన్న రష్యన్ సేనలు.. తాజాగా తూర్పు డాన్‌బాస్ ప్రాంతంలో పురోగతి సాధిస్తున్నాయి. ఇక్కడి మైనింగ్ పట్టణం 'సోలెదార్ 'పై క్రమంగా పట్టుబిగిస్తున్నాయి! కీవ్ బలగాలతో నెలల తరబడి యుద్ధం తర్వాత.. రష్యా ఎట్టకేలకు ఈ ప్రాంతాన్ని నియంత్రించే అవకాశం ఉందని బ్రిటన్ రక్షణశాఖ తెలిపింది. వాగ్నర్ గ్రూప్ సాయంతో ఈ ప్రాంతంలో ముందుకెళ్తున్నట్లు పేర్కొంది. రష్యన్లు తమ పూర్తి శక్తిసామర్థ్యాలను సోలెదార్‌పై కేంద్రీకరించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. దీంతో స్థానికంగా పరిస్థితులు దారుణంగా మారాయని చెప్పారు.



'ప్రస్తుతం అక్కడ ప్రతిదీ నాశనమైంది. దాదాపు ఎవరూ మిగల్లేదు. వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సోలెదార్ ప్రాంతం ఆక్రమణదారుల మృతదేహాలతో, దాడుల గుర్తులతో నిండిపోయింది. ఉన్మాదమంటే ఇలా కనిపిస్తుంది' అని అన్నారు. అయితే, ఉక్రెయిన్ సేనలు ధైర్యంగా పోరాడుతున్నట్లు చెప్పారు. మిత్రదేశాలు సరఫరా చేసిన ఆయుధ సామగ్రిని వీలైనంత త్వరగా సరిహద్దు ప్రాంతాలకు తరలించేందుకు తమ యంత్రాంగం పనిచేస్తోందని జెలెన్‌స్కీ వెల్లడించారు. దాదాపు 10 వేల జనాభా కలిగిన సోలెదార్ పట్టణం.. మాస్కో కొన్ని నెలలుగా స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తోన్న బఖ్ముత్ నగరానికి 15 కి.మీల దూరంలో ఉంది. ప్రస్తుతం ఇదే కేంద్రంగా యుద్ధం కొనసాగుతోంది.

# చిరు వ్యాపారుల కోసం ప్రభుత్వం మహత్తర కార్యక్రమం

## - నడ్డి విరిచే వడ్డీలకు చెల్లుచీటీ చెబుతూ చిరు వ్యాపారులకు అండగా నిలబడాలన్న సదుద్దేశంతో.. జగనన్న తోడు పథకం.

## -నేడు జగనన్న తోడు పథకం.

## చిరు వ్యాపారులకు రూ.10వేల వరకు వడ్డీలేని రుణం.

**అమరావతి :**పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 3.95 లక్షల మంది చిరు వ్యాపారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి బ్యాంకుల ద్వారా కొత్తగా రూ. 395 కోట్లు కొత్త రుణాలు అందించడంతో పాటు, గత 6 నెలలకు సంబంధించిన రూ.15.17 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను క్యాంపు కార్యాలయంలో కంప్యూటర్‌లో బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న సీఎం వైయస్.జగన్.

గ్రామాలు, పట్టణాల్లో సుమారు 5 అడగులు పొడవు, 5 అడుగులు వెడల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్నవారు. పుట్‌పాత్‌ల మీద, వీధుల్లో తోపుడు బండ్ల మీద వస్తువులు, కూరగాయలు, పండ్లు అమ్మకుని జీవించేవారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు, గంపలు, బుట్టలలో వస్తువులు అమ్మేవారు, సైకిల్, మోటారు సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసేవారితో పాటు, సంప్రదాయ చేతివృత్తుల కళాకారులు... ఇత్తడి పని చేసేవాళ్లు, బొబ్బిలి వీణ, ఏటికొప్పాక, కొండపల్లి బమ్మల తయారీ, లేస్ వర్క్, కలంకారీ, తోలుబొమ్మలు, కుమ్మరి తదితర వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నవారు.

**జగనన్న తోడు పథకం...**

సుదీర్ఘ పాదయాత్రలో ఈ చిరు వ్యాపారుల కష్టాలను చూసిన, వారి కడగండ్లను స్వయంగా విన్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ ఆ పరిస్థితులను మారుస్తూ, నిత్య కష్టంపైనే ఆధారపడి, గౌరవంగా జీవిస్తున్న వారిని ఆదుకోవడం కోసం, సున్నా వడ్డీకే రుణాలు అందిస్తూ జగనన్న తోడు పథకం అమలు చేస్తున్నారు.

**దేశంలోనే అత్యధిక రుణాలు...**

దేశంలో అత్యధికంగా వడ్డీలేని రుణాలు అందిస్తున్న వైయస్.జగన్ ప్రభుత్వం.

నేడు అందిస్తున్న రూ.395 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు రూ.15,31,347 మంది చిరు వ్యాపారాలు చేసుకునే లబ్ధిదారులకు అందించిన వడ్డీలేని రుణాలు రూ.2,406 కోట్లు.

వీరిలో సకాలంలో రుణాలు చెల్లించి రెండోసారి రుణం కోరి పొందిన వారు 8,74,745 మంది.

నేడు అందిస్తున్న వడ్డీ రీయింబర్స్‌మెంట్ రూ.15.17 కోట్లతో కలిపి సకాలంలో రుణాలు చెల్లించిన 13.28 లక్షల లబ్ధిదారులకు ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి చెల్లించిన వడ్డీ రూ.63.65 కోట్లు.

ముఖ్యమంత్రి వైయస్.జగన్ తీసుకున్న చురుకైన చర్యల కారణంగా సకాలంలో రుణాలు చెల్లించిన వీధి వ్యాపారులు, సంప్రదాయ చేతివృత్తుల వారికి నిత్యం అందుబాటులో మూలధనం.

ఏ ఏడాదికి ఆ ఏడాది రుణాల మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.11 వేలకు, రూ.11 వేల నుంచి రూ.12 వేలకు, రూ.12 వేల నుంచి రూ.13వేలకు పెంచుతూ బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించేలా చర్యలు.















# ఎవరి పాపం ఇది?!

అది సాక్షాత్తూ శంకరాచార్యుడు నడయాడిన నేల. ఆయన ప్రవచనాలు విని పులకించిన పుణ్య భూమి. ఆయన చేతుల మీదుగా దేశంలో ఏర్పాటైన నాలుగు ప్రధాన పీఠాల్లో ఒకటైన జ్యోతిర్మఠం ఇక్కడిదే. ఈ పట్టణం పేరు దాన్నుంచే వచ్చింది. హిరణ్యకశిపుడిని వధించిన ఉగ్ర నరసింహుడు శాంతమూర్తిగా మారింది ఈ ప్రదేశంలోనేనని వ్యాస విరచిత స్కంధపురాణం అంటుంది. నిత్యం వేలాదిమంది భక్తులతో కిటకిటలాడే పుణ్యక్షేత్రాల్లో ఇదొకటి. ఇక్కడి ఎత్తయిన హిమవన్నగాలు, దట్టమైన అడవులు, నిత్యం గలగలపారే హిమానీ నదాలను వీక్షించటానికి వచ్చే పర్యాటకులు కూడా తక్కువేమీ కాదు. పైగా చైనా సరిహద్దును ఆనుకునివున్న ప్రాంతంగనుక వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైనది. హిమశిఖరాల అధిరోహణకు తరలివెళ్లే బృందాలు ఈ ప్రాంతం మీదుగానే సాగుతాయి.

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఇంతటి ఘనమైన పౌరాణిక, చారిత్రక, పర్యాటక ప్రదేశమైన జోషిమఠ్ సంబంధించి కొన్ని వారాలుగా వెలువడుతున్న వార్తలు హడలెత్తిస్తున్నాయి. అక్కడి నివాస గృహాలు ఉన్నట్టుండి బీటలు వారుతుండటం, నేల నెర్రెలుబారడం స్థానికులకు కునుకు లేకుండా చేస్తు న్నాయి. జోషిమ%ఠఈ% ఉన్న చమోలీ జిల్లాలోనే కర్ణప్రయాగ్, గోపేశ్వర్ పట్టణాలు... తెహ్రీ జిల్లాలోని ఘన్సాలీ, పితోర్‌గఢ్ జిల్లా మున్సియారి, ధార్చులా... ఉత్తరకాశీ జిల్లా భట్వారీ... ఇంకా పౌరీ, నైని టాల్ తదితర పట్టణాలకు సైతం ఇలాంటి ముప్పే పొంచివున్నదని నిపుణులంటున్న మాట.

ఇది ఇప్పటికిప్పుడు ముంచుకొచ్చిన ముప్పు కాదు. గత కొన్ని దశాబ్దాలుగా మనుషులు చేసిన, చేస్తున్న పాపాల పర్యవసానమే ఈ ఉత్పాతం. లాభార్జన తప్ప మరేమీ పట్టని కార్పొరేట్ సంస్థలు, అక్రమార్జనకు అలవాటుపడిన నేతలు ఏకమై ప్రకృతి వనరులను దోచుకు తింటున్నారన్న ఏకైక కారణంతో ఉమ్మడి ఉత్తరప్రదేశ్‌లో ఉత్తరాఖండ్ వాసులు సుదీర్ఘకాలం పోరాటాలు చేశారు. అవి కొన్నిసార్లు హింసాయుత రూపం కూడా తీసుకున్నాయి. వృక్షాలను హత్తుకునే అహింసాయుత చిప్కో ఉద్యమం పురుడుపోసుకున్నది ఈ నేలపైనే.

తమ జీవనాధారమైన అడవులను నేలమట్టం చేస్తున్న తీరుపై 1973లో వేలాదిమంది గ్రామీణులు సుందర్‌లాల్ బహుగుణ నేతృత్వంలో ప్రారంభించిన ఈ ఉద్యమం దీర్ఘకాలం ప్రభావవంతంగా కొనసాగడంలో మహిళల పాత్ర ప్రధాన మైనది. అనంతరకాలంలో ప్రపంచ పర్యావరణ ఉద్యమాలకు ఊపిరులూదిందీ, ప్రేరణగా నిలిచిందీ చిప్కో ఉద్యమమే. తెహ్రీ డ్యాం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కూడా ఎన్నో ఉద్యమాలు సాగాయి. స్థానిక వనరులపై సంపూర్ణావగాహనగల తమ ప్రాంతంవారు పాలకులైతే తప్ప ఈ దోపిడీనీ, ఈ అరాచకాన్నీ నివారించలేమన్న భావనతో స్థానికులు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన పర్యవసానం గానే... వారి త్యాగాల ఫలితంగానే 2000 సంవత్సరంలో ఉత్తరాఖండ్ ఆవిర్భవించింది.

కానీ గత రెండు దశాబ్దాలుగా జరిగిందంతా వేరు. బలమైన నాయకత్వం కొరవడి రాష్ట్రం అస్థిరత్వంలోకి జారుకుంది. రాష్ట్రం 13 మంది ముఖ్యమంత్రులను, రెండు దఫాలు రాష్ట్రపతి పాలన చవిచూసిం దంటే పార్టీలకు అతీతంగా నాయకగణం ఎలా భ్రష్టుపట్టిపోయిందో అర్థమవుతుంది. అభివృద్ధి పేరుతో నిర్మించిన జలవిద్యుత్ ప్రాజెక్టులు, బహుళ అంతస్తుల భవంతులు, కొండల్ని పిండిచేసి నిర్మించే రహదారులు, సొరంగాలు అక్కడి పర్యావరణ సమతౌల్యాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. అడవుల విధ్వంసం సరేసరి. ఎన్నడో 1976లోనే ఎంసీ మిశ్రా కమిషన్ ఈ ప్రాంత ప్రత్యేక భౌగోళిక స్థితిపై నివేదిక వెలువరించింది.

జోషిమఠ్ భూగర్భంలోని అంతర్వాహినులవల్ల ఈ నేలకు కుంగి పోయే గుణమున్నదని హెచ్చరించింది. విన్నవారేరి? దశాబ్దాలుగా అన్ని హెచ్చరికలనూ పాలకులు పెడచెవిన పెట్టి అభివృద్ధి మంత్రం జపించిన పర్యవసానంగా అక్కడి ప్రజానీకం భయం గుప్పెట్లో బతుకులీడుస్తున్నారు. ఈ ప్రాంతంలో సాగిస్తున్న నిర్మాణాల తీరుతెన్నులు చూస్తే భయాందోళనలు కలుగుతాయి. ఆసియాలో అతిపెద్దదైన, దీర్ఘమైన రోప్‌వే ప్రాజెక్టు నిర్మాణం ఇక్కడిదే.

420 మెగా వాట్ల విష్ణుప్రయాగ్ జలవిద్యుత్ ప్రాజెక్టు, ఎన్‌టీపీసీకి చెందిన 520 మెగావాట్ల తపోవన్ జలవిద్యుత్ ప్రాజెక్టులతోపాటు చార్‌ధామ్ ప్రాజెక్టు పేరిట విశాలమైన రహదారులు, సొరంగాలు నిర్మాణ మవుతున్నాయి. ఇవన్నీ నదీప్రవాహాలకు ఆటంకమవుతుంటే అవి తమ దోవ తాము వెదుక్కుంటు న్నాయి. ఇక వలసలతో నానాటికీ పెరుగుతున్న జనాభా సంగతి సరేసరి. ఈ ప్రాంతం భూకంప జోన్‌లో ఉన్నదన్న జ్ఞానం కూడా పాలకులకు కొరవడింది.

మనిషి మనుగడకు ప్రకృతి వనరుల వినియోగం తప్పనిసరే. అందువల్ల సహజమైన సమతుల్యత ఏదోమేరకు దెబ్బతినడం కూడా అనివార్యమే. కానీ దాన్ని కనిష్ట స్థాయిలో ఉంచటం, మరీ ముఖ్యంగా ఎంతో సున్నితమైన హిమవత్పర్వత ప్రాంతంలో ప్రకృతిపట్ల భయభక్తులతో మెలగటం అవసరం. కార్పొరేట్ సంస్థల దురాశకూ, కాంట్రాక్టర్ల లాభార్జనకూ, స్వీయప్రయోజనాల రక్షణకూ యధేచ్ఛగా పర్యావరణ విధ్వంసానికి పూనుకుంటే ఏమవుతుందో జోషిమఠ్ ఉత్పాతం తెలియజెబుతోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అభివృద్ధి పేరిట సాగిస్తున్న నిర్మాణాలే ప్రస్తుత దుస్థితికి కారణమని జోషిమఠ్ పీఠాధిపతి స్వామి అవిముక్తేశ్వరానంద్ చేసిన ఆరోపణల్లో నిజం లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు మేల్కొనాలి. పరిస్థితులు చేయిదాటిపోకుండా తక్షణ చర్యలకు ఉపక్రమించాలి. ఉత్తరాఖండ్ భౌగోళిక స్థితిగతుల ఆధారంగా పకడ్బందీ మాస్టర్‌ప్లాన్ రూపొం దించి, అందుకు అనుగుణమైన చర్యలు తీసుకోవాలి.

# 10 లక్షల ఆస్తి రిజిస్ట్రేషన్ చేసి జగనన్న గిఫ్టుగా ఇచ్చారు.

## - గడప గడపలోఓటిఎస్ లబ్దిదారులతో మంత్రి జోగి రమేష్

## - జగనన్న చేస్తున్న మంచి పనులే మళ్లి గెలిపిస్తాయి-గడప గడపలో లబ్దిదారులు

**(వి న్యూస్ గూడూరు):** రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మంగళవారం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి లబ్ది పొందిన వివరాలు తెలియజేస్తూ బుక్ లెట్స్ అందజేశారు. తొలుత గ్రామంలో మహిళలు హారతులు ఇచ్చి మంత్రి కి స్వాగతం పలికారు. పేరిశెట్టి మల్లిఖార్జునరావు మరియు అందె లక్ష్మీకుమారి అనే లబ్దిదారులకు ఓటిఎస్ క్రింద జగనన్న శాశ్వత గృహహక్కు పత్రాలు మంత్రి అందజేస్తూ జగనన్న 10 నుండి 15 లక్షల వరకు విలువచేసే ఆస్తి మీపేరుతో రిజిస్ట్రేషన్ చేసి మీకు గిఫ్టుగా ఇచ్చారని, దీనిని మీరు సొంతంగా అనుభవించవచ్చు లేదా పిల్లలకు వారసత్వ ఆస్తిగా ఇవ్వవచ్చు అంటూ మంత్రి లబ్దిదారులతో అన్నారు. రైతు భరోసా కేంద్రం వీధిలో విద్యుత్ స్థంబాలు వేయించాలని, కొన్ని వీధులలో డ్రైనేజిలు నిర్మించాలని ఈ విధంగా ఈ పర్యటనలో మంత్రి దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గుండారపు నాగేశ్వరమ్మ స్థలం ఉంది ఇల్లు కట్టించాలని కోరగా మంజూరు ప్రతిపాదనలు వెంటనే పంపించాలని మంత్రి ఆదేశించారు. ఇన్ని పథకాలు మంజూరు చేస్తున్న జగన్ మనుష్యుల్లో దేవుడని లబ్దిదారులు కొనియాడారు.కప్పలదొడ్డి-1 అంగన్వాడి కేంద్రాన్ని మంత్రి సందర్శించి చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. జగన్మావయ్య తెలుసా అంటూ చిన్నారులను మంత్రి ప్రశ్నించగా, బుక్లెట్పై జగన్ పోటో చూపి జగన్మావయ్య మాకు తెలుసు అంటూ గడుసుగా బదులిచ్చారు. మంత్రి ఇంటింటికి వెళ్లి వృద్దులను పలకరించి పింఛన్లు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఇప్పుడు ఇస్తున్న 2,750 రూ.లు పింఛన్ మళ్లి జనవరి నాటికి 3 వేల రూ.లకు పెంచుతామన్నారు. తన రేషన్ కార్డుపై తన కొడుకు చేనేత పింఛన్



తీసుకుంటున్న కారణంగా తనకు పింఛన్ మంజూరు కాలేదని ఓ వృద్ధురాలు తన కొడుగు సచివాలయం ఉద్యోగి అయినందున పింఛన్ రాలేదని మరో వృద్దురాలు మంత్రి దృష్టికి తీసుకురాగా వీరి రేషన్ కార్డులు స్ప్లిట్ చేసి పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఓటుహక్కు మొదట వచ్చినప్పటికి మీకే ఓటు వేశాను, మీకు వ్యక్తిగత అభిమానిని అంటూ కొండాయిగుంట మాధూరి అనే మహిళ తన పుట్టినరోజు సందర్భంగా హారతి ఇచ్చి మంత్రికి స్వాగతం పలుకగా మంత్రి ఆశీస్సుల ఒదజేశారు. ఈ పర్యటనలో మంత్రి మాట్లాడుతూ కప్పలదొడ్డి గ్రామంలో జలజీవన్ మిషన్ క్రింద 95 లక్షలు మంజూరు అయ్యాయని, టెండర్లు పూర్తికాగానే పనులు ప్రారంభించి గ్రామంలో 462 కుళాయి కనెక్షన్లు త్వరలో అందజేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి బాగున్నారా అంటూ అందరిని పలుకరించి పింఛన్లు రెగ్యులర్ గా అందుతున్నాయా మీ సమస్యలు ఏమిటీ అంటూ అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. తీవ్ర ఆనారోగ్యంతో ఉన్న వృద్ధుడు అడపా లక్ష్మణరావు డిఎం పింఛన్ (బెడ్డెన్) మంజూరు చేయాలని మంత్రి కొరగా ఆధార్ ఫోన్కు లింక్ చేసి సదరం స్లాట్ బుక్ చేసి పింఛన్ ఇప్పించాలని ఎఎన్ఎంను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎంపీడీవో డి. సుబ్బారావు, ఇవో ఆర్ డి రజావుల్లా, హౌసింగ్ డీఈ ఎ.శ్రీనివాసరావు, అగ్రికల్చరల్ ఎవో హెబ్సిభా వివిధశాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మంత్రి వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపిపి సంగ మధుసూధనరావు, సర్పంచ్ మాధవి, ఎంపిటిసి తేజోవతి, పార్టీ నాయకులు గౌరిపర్తి రవికుమార్, తలుపుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణం ప్రతికూలంగా ఉన్నా టీషర్ట్‌లే ధరిస్తా: రాహుల్ గాంధీ

**చండీగఢ్:** 'భారత్ జోడో యాత్ర' ప్రారంభమైనప్పటి నుంచి రాహుల్ గాంధీ ధరించిన టీషర్టుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇక, ఉత్తరాదిన చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ఆయన స్వెట్టర్ వేసుకోకుండా కేవలం టీషర్టుపైనే యాత్ర కొనసాగిస్తున్నారు. దీనిపై తాజాగా రాహుల్ స్పందించారు. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పటికీ పాదయాత్రలో టీషర్టు మాత్రమే ధరించాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. చిరిగిన దుస్తుల్లో చలితో వణికిపోతున్న ముగ్గురు బాలికలను చూసి ఈ నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు.

హరియాణాలోని అంబాలాలో జరిగిన మీడియా సమావేశంలో 'టీషర్టు' వార్తలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పందించారు. "మీరు ఎందుకు టీషర్టు మాత్రమే ధరిస్తున్నారు? మీకు చలిగా అన్పించట్లేదా? అని చాలా మంది అడుగుతున్నారు. దీనికి కారణం చెబుతా. యాత్ర ప్రారంభించినప్పుడు కేరళలో చాలా వేడిగా ఉంది. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌లోకి అడుగుపెట్టాక కాస్త చలిగా అనిపించింది. అయితే ఆ రాష్ట్రంలో యాత్ర జరుగుతున్నప్పుడు ఓ రోజు ముగ్గురు పేద బాలికలు చిరిగిన దుస్తుల్లో నా దగ్గరకు వచ్చారు. సరైన దుస్తులు లేక చలికి వణికిపోతున్నారు.



అప్పుడే నేను నిర్ణయించుకున్నా.. శీతల వాతావరణం నన్ను గజగజ వణికించేలా చేసినప్పుడు స్వెట్టర్ గురించి ఆలోచిస్తా. అప్పటిదాకా కేవలం టీషర్టుతోనే యాత్ర కొనసాగిస్తా. ఆ బాలికలు చలికి వణికిపోతుంటే.. రాహుల్ గాంధీ కూడా వణుకుతాడని వారికి సందేశం ఇవ్వాలనుకుంటున్నా" అని రాహుల్ వివరించారు. ఈ సందర్భంగా ఆరెస్సెస్ కార్యకర్తలపైనా ఆయన విమర్శలు చేశారు. వారంతా 21వ శతాబ్దపు కౌరవులంటూ మండిపడ్డారు.

జోడో యాత్ర మొదలైన తర్వాత రాహుల్ టీషర్టు ధరపై వివాదం జరిగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కూడా పలుమార్లు ఆయన టీషర్టుపై అనేక కథనాలు వచ్చాయి. దీనిపై ఇటీవల ఆయన స్పందిస్తూ.. "మీడియా నేను ఎలా ఉన్నదానిపై మాత్రమే దృష్టిపెట్టింది. కానీ, నాతో పాటు ఈ యాత్రలో చాలా మంది పేదవాళ్లు, కూలీలు చిరిగిన దుస్తుల్లోనే నడుస్తున్నారు. వాళ్లను ఎందుకు గుర్తించట్లేదు. నేను టీషర్టులో ఉండటం ఇక్కడ సమస్య కాదు. రైతులు, పేద కూలీలు.. వారి పిల్లలు చిరిగిన దుస్తులు ఎందుకు వేసుకోవాల్సి వస్తుందనేదే అసలైన ప్రశ్న" అని రాహుల్ కేంద్రాన్ని దుయ్యబట్టారు.

ప్రస్తుతం జోడో యాత్ర హరియాణాలో కొనసాగుతోంది. ఇప్పటివరకు తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఈ యాత్ర జరిగింది. జనవరి 30న కశ్మీర్‌లోని శ్రీనగర్‌కు చేరుకోవడంతో యాత్ర ముగుస్తుంది.

# అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు: ఫిబ్రవరి 21 & 22

**(వి న్యూస్ విశాఖపట్నం):** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 21 %ు% 22 జరగబోవు అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలను నిర్వహించటానికి తెలుగు విభాగ ఆచార్యులతో పాటు వివిధ తెలుగు భాషా,సాహితీ సంస్థ ప్రతినిధులతో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాద్ రెడ్డి సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం తెలుగు ఆచార్యులు,సమైక్యభారతి ప్రతినిధులు ఈ సదస్సుగురించి తెలియజేస్తూ శాస్త్ర సాంకేతికరంగాలలో వార్షికంగా పరిశోధనాత్మకంగా జరుగుతున్న దేశీయ అంతర్జాతీయ సమావేశాల తరహాలో ప్రప్రధమంగా తెలుగు భాషా సమావేశాలు ఆంధ్ర విశ్వకళాపరిషత్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తు తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాలు,పరిశోధనా సదస్సులు జరుగుతాయని,కేవలం ప్రాచీన తెలుగు భాషా సాహిత్య వైభవాలను కొనియాడటానికే పరిమితం కాకుండా ఆధునిక తరానికి రాబోయే తరానికి తెలుగు భాషా మాధుర్యాన్ని రుచి చూపించవలసిన అవసరం ఉందని అందుకు అధ్యాపకులు విద్యార్థుల మనసు గుర్తెరిగి నూతన బోధనా పద్ధతులు అవలంబిచాలనే విషయాన్ని ఈ సమావేశాల ద్వారా చర్చిస్తామన్నారు.ప్రస్తుత కాలానికి తగినట్లుగా కంప్యూటర్ అంతర్జాల విజ్ఞానానికి అందించటానికి ప్రధానంగా ఈ సదస్సు లు నిర్వహిస్తున్నట్లు తెల్పారు. తెలుగు భాషలో తెలుగు పరిశోధనలో అంతర్జాల కంప్యూటర్ వంటి ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించడానికి ఉన్న అవకాశాలు పరికరాలు సాధకబాధకాలు వంటి అంశాలపై విస్తృతమైన చర్చ జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా ఒక సమావేశ మందిరంలో తెలుగు పరిశోధకుల సదస్సు లో తెలుగులో పరిశోధన చేసిన వారు, చేస్తున్నవారు చేయాలనుకుంటున్న వారు అందరూ పాల్గొని పరిశోధనకి




కావలసిన విధి విధానాలు ఉపలభ్యమయ్యే పరికరాలు ఎదురయ్యే సమస్యలు వాటిని అధిగమించడానికి సలహాలు సూచనలు వంటి అంశాలపై కూలంకుష చర్చ చేయాల్సి ఉంటుందన్నారు. పరిశోధన పూర్తి చేసిన వారు తమ సిద్ధాంత వ్యాసాల ప్రదర్శనకు తదుపరి పరిశోధకులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి మరింత మంది తెలుగులో పరిశోధనలు చేపట్టడానికి ప్రోత్సాహం వంటివి లభిస్తాయని నిష్ణాతులైన ఆచార్యులు, పరిశోధనా పర్యవేక్షకులు తమ తమ అనుభవ సారాన్ని పరిశోధనా విద్యార్థి లోకానికి అందిస్తారని ఈ సమావేశాల్లో తెలుగు భాషాభిమానులు పరిశోధకులు ముఖ్యంగా తల్లిదండ్రులు తెలుగుని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వారే తెలుగు భాషను అభివృద్ధి చేయగలరన్నారు. అందరికీ ఉపయోగపడే విధంగా ఉండే ఈ సదస్సులలో పౌరులు అందరూ పాల్గొనేలా ప్రణాళికలు తయారుచేస్తామని తెలుగును కాపాడే బాధ్యత కేవలం ప్రభుత్వాలకి వదిలిపెట్టకుండా సమాజంలోని సభ్యులందరితో పాటు ముఖ్యంగా తల్లిదండ్రులు, వివిధ సాహితీ సంస్థలు అందరూ సంయుక్తంగా పాల్గొంటే ఈ కార్యక్రమం దిగ్విజయమవుతుందన్నారు తెలుగు భాష మనం కోరుకుంటున్నట్లుగా పది కాలాలపాటు నిలిచి ఉంటుందని కేవలం తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం అన్న చర్చలోకి పోకుండా ఎక్కడ ఉన్నా ఏ వృత్తిలో ఏ చదువులో ఉన్న తెలుగును అభ్యసిస్తూ వినియోగిస్తూ భాషను పెంపొందించుకోవాలనే లక్ష్యంతో ఈ సదస్సులు జరుగుతాయన్నారు. తెలుగు భాషను పదిమందితో పంచుకోవాలి అన్న ఉద్దేశంతో ఈ సమావేశాలు జరుగుతున్నాయని ప్రభుత్వం వారి సహకారంతో విశ్వవిద్యాలయాల వారి ఆధ్వర్యంలో ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 21 %ు% 22 తారీకులలో నిరంతరం కొనసాగాలని కార్యకర్తల సంకల్పంఅని అవకాశాన్ని బట్టి ఆగస్టులో మధ్యంతర సమావేశాన్ని పరిశోధన విద్యార్థులకు ఉద్దేశించి అంతర్ విశ్వవిద్యాలయ పరిశోధనా సదస్సుగా కూడా జరపాలని నిర్ణయించినట్లుతెలియజేసారుఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు ఆచార్య జి యోహాన్ బాబు,ఆచార్య వెలమల సిమ్మన్న,డా ఏ సీతారత్నం,డా బూసి వెంకటస్వామి, సమైక్య భారతి జాతీయ గౌరవాధ్యక్షులు భారత అంతరిక్ష విభాగంలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ మూర్తి రేమళ్ళ, సమైక్య భారతి జాతీయ సమన్వయ కర్త పి. కన్నయ్య , సమైక్య భారతి ముఖ్య సలహాదారు డా. ఎం. విజయ గోపాల్ , డాక్టర్ డివిసూర్యారావు,గిడుగు నాగేశ్వరరావు, యూ ఎస్ ఏ నుంచి నాటహాప్రతినిధి సుధారాణి తదితర తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పోరాటాల ద్వారా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుందాం టీ తాతయ్య డిమాండ్

**(వి న్యూస్ మచిలీపట్నం):** కన్వీనర కృష్ణ జిల్లా ఏఐటియుసి కౌన్సిల్ మంగళవారం ఉదయం 10 గంటలకు మచిలీపట్నం ఏఐటి యుసి కౌన్సిల్ సమావేశం మచిలీపట్నంలో ని కామ్రేడ్ శ్రీహరి రావు భవన్ లో కరపాటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీ తాతయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం కలిసి ప్రభుత్వ రంగ సంస్థలను కొంతమంది కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించింది చోద్యం చూస్తుంది ఈ నేపథ్యంలో ఏ ఐ ట యు సి ఆధ్వర్యంలో ఈనెల 25వ తారీఖున మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చౌక్ లో ఉదయం 10 గంటలకు నిరాహార దీక్ష కార్యక్రమానికి సిపిఐ , ఏఐటీయూసీ సంఘాల ద్వారా నిర్వహించాలని ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు ఏఐటి యుసి అనుబంధ కార్మిక సంఘముల




కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరినారు బందరు నియోజకవర్గ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి లింగం పిలుపు మాట్లాడుతూ అసంఘటితరంలో ఉన్నటువంటి ప్రైవేటు , ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేయుచున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని , రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను బేషరుతువుగా పర్మినెంట్ చేయాలని కోరినారు ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కర్పాటి సత్యనారాయణ , ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.ఈశ్వరరావు ఆర్టీసీ రిటైర్డ్ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓఎల్ రావు ఆర్టీసీ పోర్టర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మయ్య తదితరులు సమావేశమయ్యారు.

# సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కృష్ణా జిల్లా పోలీసులు



**(విన్యూస్ – మచిలీపట్నం ):** సంక్రాంతి సంబరాలు వారం రోజుల ముందే ఘనంగా నిర్వహించారు కృష్ణాజిల్లా పోలీసులు. మచిలీపట్నం మంగళవారం కృష్ణా జిల్లా ఎస్పీ వి జాషువా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు రెండు రోజుల ముందే అంబరాన్ని అంటయి. హిందువుల పండుగలలో ప్రాచుర్యం పొందిన సంక్రాంతి సంబరాలను అలనాటి సంవత్సరాలను మైమరిపించే విధంగా డిఎస్పీలు, పోలీస్ ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు ఇతర అధికారులు నిత్యం పోలీసు యూనిఫామ్ తో కనిపించే వారు సాంప్రదాయ దుస్తులలో అలరించడం విశేషం. నిత్యం ఉద్యోగ వత్తిడిలో ఉండే పోలీసులు ఒక్కసారిగా ఆటవిడుపు లభించింది.

భోగిమంటలతో, గంగిరెద్దుల విన్యాసాలు,చిన్నారుల భోగి పళ్ళ సంభరలతో, పొట్టేళ్ల విన్యాసాలతో, కోలాట ప్రదర్శనలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించాయి. చిన్నారుల్లో యువతీయువకులు సంక్రాంతి సంబరాల్లో మునిగి తేలుతూ ఆనందాన్ని పొందారు. కృష్ణా జిల్లా ఎస్ పి జాషువా సతీసమేతంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా డి.ఎస్.పి మాసుం భాష తన వాక్చాతుర్యంతో ఆహుతులను ఆకట్టుకున్నారు. కొత్త అల్లుళ్ళు కొంటె మరదలా డ్రామా చూపరులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఏ యస్పి వెంకట రామాంజనేయులు,డీఎస్పీలు గుడివాడ సత్యానంద్ , అవనిగడ్డ మహబూబ్ బాషా , గన్నవరం డి ఎస్ పి విజయ పాల్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు తులసి, శివాజీ ,కొండయ్య, రవికుమార్, శ్రీనివాస్, వీరయ్య గౌడ్, ఎస్సై కళ్యాణి, హిమ బిందు,పద్మ,నాగరాజు,జనార్దన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో 9వ వారం యాచకులకు అన్న ప్రసాదం వితరణ



**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం యాచకులకు, అనాధలకు మరియు వృద్ధులకు అన్నదాన వితరణ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హనుమాన్ జంక్షన్ లో 9వ వారం కోట వారి చేయూత ఫౌండేషన్ సహకారంతో జంక్షన్ నాలుగు రోడ్లు వెంబడి నిరాశ్రయులకు, యాచకులకు, అనాధలకు మరియు వృద్ధులకి ఒక్కొకరి వద్దకు వెళ్లి అన్న ప్రసాదం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూకల బాలాజీ మాట్లాడుతూ ప్రతివారం అన్నార్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. దుట్టా మాణిక్యాలరావు మాట్లాడుతూ దాతలు సహకరించిన చేసే శ్రమ మనసు ఉండాలి, మీరు తీసుకున్న భోజనాల కార్యక్రమం మంచి నిర్ణయం అని అన్నారు. అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర మాట్లాడుతూ ఎంతో సాహసోపేతమైన కార్యక్రమం శ్రీకారం చుట్టారని ఎన్ని ఆటంకాలు ఎదురొచ్చినా ఈ కార్యక్రమం కొనసాగించాలని సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కాలపాల రాజేష్, కాంపాటి ప్రసాద్, రాజా రమేష్, చలమలశెట్టి వెంకటేశ్వరరావు, లంక రమేష్, ఆకుల రాము పాల్గొన్నారు.


## V స్మార్ట్ యాడ్స్

**Insurance**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097




## అమ్మబడును

మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి:
సెల్: 7032931205
సంప్రదించు వేళలు: ఉదయం11 – 2పిఎం

## మస్కిటో డోర్స్&విండోస్

చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి:
**చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్**
గొడుగుపేట-మచిలీపట్నం
సెల్:9182197822
9121605277

## తక్కువధరకే ప్రకటనలు

ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..**
సంప్రదించండి
9848667347

## వంట మనిషి కావలెను

మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్)
సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల)
సెల్:7032931205










## అద్దెకు ఇవ్వబడును

జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥లగు వారు సంప్రదించండి. లిఫ్టు సౌకర్యం కలదు.
సంప్రదించండి:
7997883575
9347576464
9515237110

## స్థలం అమ్మబడును.

డోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి:
సంప్రదించండి:
7997883575
9347576464


# మంగళవారం ప్రత్యేక రాధనలు



**(వి న్యూస్ మచిలీపట్నం):** వరానుపేట మచిలీపట్నం ఆర్పీఎం చర్చి నందు ప్రతి మంగళవారం సాయంత్రం పునీత పాదుషాపురి అంతోని వారి గౌరవార్థం జరుగు ప్రార్ధనలో మచిలీపట్నం. ఇతర గ్రామాల నుండి క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. రెవ ఫాదర్ లాము జయరాజు ఆధ్వర్యములో జరుగుతున్న ఈ దివ్య బలి పూజలని ఈ మంగళవారం ఫాదర్ రవి నిర్వహించారు. 9 మంగళవార నవీన ప్రార్ధనలు, 13 ప్రత్యేక మంగళవారాలు ప్రార్ధనలో పాల్గొన్న వారికి ఎన్నో అద్భుత కార్యములు జరుగుచున్నవి. మేలులు జరిగిన వారు సాక్ష్యములు హెుఇస్తున్నారు. సిస్టర్స్ విన్సెంట్ పాల్ సొసైటీ సభ్యులు, సలహా మండలి సభ్యులు. క్రైస్తవ భక్తులు, ఉపదేశి ఏ ఐ సి సి సభ్యులు మువ్వల యోహాను, కారే ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మెగా వైద్య శిబిరన్ని సద్వినియోగం చేసుకోండి

## - మర్రి రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో అరుంధతి ఆసుపత్రిలో మెగా వైద్యశిబిరం : బొమ్మ అమరేందర్

**( జవహర్ నగర్ ,వి న్యూస్):** మేడ్చల్ జిల్లా జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం బి ఆర్ యెస్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో దుండిగల్ అరుంధతి స్పెషల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని టి యు డబ్ల్యూ జె మేడ్చల్ జిల్లా బొమ్మ అమరేందర్ పిలుపునిచ్చారు.మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు ప్రతీనిత్యం విధి నిర్వహణలో 24 గంటలు వృత్తి బాధ్యతలు నిర్వహిస్తూ. అరోగ్య రీత్యా, గుండె, సంబంధిత (హార్ట్ స్ట్రోక్), గ్యాస్ట్రిక్, కిడ్నీ లివర్, బీపీ, షుగర్ తొ పాటు పాలు ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ అరోగ్య సమస్యల టెస్టులు పరీక్షించుకునే%శీ%దుకు దాదాపు ఒక లక్ష రూపాయల ఖర్చు అవుతుంది. ఇవీ మేడ్చల్ జిల్లా టి యు డబ్ల్యూ జె హెచ్ 143 ఐ జె యు జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు స్పందించి జిల్లా జర్నలిస్టు లకు ఉచితంగా అందిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. టెస్టుల కోసం వచ్చిన జర్నలిస్టులకు, భోజన సౌకర్యం కల్పిస్తున్నా మర్రి యాజమాన్యం వారికి మేడ్చల్ జిల్లా జర్నలిస్ట్ ల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జనవరి 11వ తేదీ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించే ఉచిత అన్ని రకాలపరీక్షలకు మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు పెద్ద ఎత్తున తరలివచ్చి సద్వినియోగం చేసుకోవాలని బొమ్మ అమరేందర్ పిలుపునిచ్చారు.

# సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలను విజయవంతం చేయండి.

## - పోటీల నిర్వహకుడు విజయ్ కుమార్



**(వి న్యూస్ విజయవాడ):** ఈనెల 12 ,13వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ సహకారంతో కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ నిర్వహిస్తున్న రెండవ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు జూనియర్ బాల బాలికలు , సీనియర్ స్త్రీ పురుషులు విభాగం లో స్థానిక విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వహకుడు విజయ్ కుమార్ తెలిపారు ఈ పోటీల కోసం కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి ,తెలంగాణ, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ నుంచి జట్లు అన్ని విభాగాలలో పోటీ పడుతున్నట్లు వారికి భోజన వసతి సదుపాయాలు కల్పించినట్లు పోటీల నిర్వాహకుడు విజయ్ కుమార్ తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ , ప్రత్యేక అతిధులుగాహొ, ఉత్తరప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీత్ రాజ్ తోమర్ ఈ పోటీలకు పరిశీలకులుగా , ప్రత్యేక అతిథిలుగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణయ్య, ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు హాజరవుతున్నట్లు తెలిపారు.

# సమస్యల సత్వర పరిష్కారం పై స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పణ....



**(వి న్యూస్, కలిదిండి) :** స్థానిక మండల పరిధిలోని అంగన్వాడి సిబ్బంది, మంగళవారం ఎంతోకాలంగా పరిష్కారం కొరకు వేచి ఉన్న సమస్యలను,స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం రూపంలో సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆ వినతి పత్రంలో తమ సమస్యలను, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తద్వారా పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా పలు సమస్యలను వినతి పత్రంలో పొందుపరచడం జరిగింది. వీటిలో ముఖ్యంగా జీతభత్యాలు పెంచాలని, పర్యవేక్షణ వేధింపులు ఆపాలని, వంటగ్యాస్ ప్రభుత్వం తరపున సప్లై చేయాలని, త్వరలో ప్రవేశపెట్టనున్న ఫేసు రెకగ్నేషన్ యాప్ నుండి తమకు మినహాయింపు ఇవ్వాలని, మెనూ చార్జర్ పెంచాలని, తమ హక్కులను కాల రాసేటటువంటి జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని, పొందుపరచడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ రోజా రమణి మాట్లాడుతూ, అంగన్వాడి సిబ్బంది యొక్క సమస్యలను, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. వినతి పత్రం సమర్పించిన వారిలో సిఐటియు కలిదిండి మండల అధ్యక్షురాలు ఎస్. కె. అబీదా బేగం, కె రమాదేవి, జె మేనకా లక్ష్మి, బి. పుష్ప, టి. సూర్య కుమారి, పెద్దింట్లమ్మ తదితరులు ఉన్నారు.

# పోలీస్ యాక్ట్‌కు లోబడే జీవో నెంబర్ 1 విడుదల : ఏపీ అడిషనల్ డీజీపీ

**అమరావతి :** ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1పై జరుగుతున్న దుష్ప్రచారంపై ఆంధ్రప్రదేశ్ అడిషనల్ డీజీపీ రవి శంకర్ అయ్యన్నార్ వివరణ ఇచ్చారు. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 1861 పోలీస్ యాక్ట్‌కు లోబడే జీవో నెంబర్ 1 విడుదల చేసినట్లు పేర్కొన్నారు. షరతులకు లోబడి సభలు, సమావేశాలకు అనుమతి ఇస్తామన్నారు. సభలు, సమావేశాలపై ఎలాంటి నిషేధం లేదన్నారు. బ్యాన్ అంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ జీవో తీసుకొచ్చినట్లు ఏడీజీపీ రవి శంకర్ తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా సభలు నిర్వహించుకోవాలని సూచించారు. పోలీసులు వేదిక స్థలాన్ని పరిశీలించి అనుమతి ఇస్తారని తెలిపారు. రహదారులు, రోడ్లపై సభలకు అనుమతి లేదన్నారు. అదికూడా అత్యవసరమైతే అనుమతులతో నిర్వహించుకోవచ్చని వెల్లడించారు.

ఈ జీవో ఉద్దేశం నిషేధం కాదని స్పష్టం చేశారు. ప్రజల రక్షణ, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా, అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ఉండటం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని జీవో నెంబర్1ను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత చట్టం దేశ వ్యాప్తంగా అమలవుతున్నదేనని అన్నారు.

**అందుకే వద్దన్నాం**

ప్రజలకు అసౌకర్యం కలిగించేలాహొరహదారుల మీదహొసభలు వద్దన్నామని లా అండ్ ఆర్డర్ డీఐజీ రాజశేఖర్ తెలిపారు.హొమరీ అత్యవసర పరిస్థితుల్లో అనుమతులు తీసుకోవచ్చని పేర్కొన్నారు.హొసన్నగా, ఇరుగ్గా ఉండే రోడ్లమీద సభల వల్లహొసాధారణ ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని.. అంబులెన్సులు, విమాన ప్రయాణాల వారికి సమస్యలు తేవద్దని సూచించారు.హొఅందువల్లేహొపబ్లిక్ గ్రౌండ్లలో సభలు జరుపుకోవాలని జీవోలో ఉందని పేర్కొన్నారు.

# లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారములో న్యాయవాదుల తోడ్పాటు అవసరం



**(వి న్యూస్ సత్తెనపల్లి):** రాజీ మార్గమే రాజ మార్గం లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం లో న్యాయవాదుల తోడ్పాటు అవసరం. సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ హాల్లో సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన ఫిబ్రవరి నెల 11 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ గురించి దానిలో ఎక్కువగా సివిల్ , క్రిమినల్ , తదితర కేసులు పరిష్కరించ బడేందుకు న్యాయవాదులు తోడ్పాటు అందించాలి అని,ఇప్పటి వరకు సత్తెనపల్లి బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి , న్యాయ విజ్ఞాన సదస్సులకు పాల్గొని వాటి యొక్క లక్ష్యాలను నెరవేర్చే దిశలో వీరి సమిష్టి కృషి అభినందనీయం అని గౌరవ న్యాయమూర్తి అన్నారు. అంతేకాకుండా భవిష్యత్ లో జరగబోయే లోక్ అదాలత్ లో కుడా వీటి యొక్క ప్రాముఖ్యత ను కక్షి దారులకు వివరించి ఎక్కువ కేసులు పరిష్కరించబడేందుకు కృషి చేయాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు మారురి లింగారెడ్డి,ప్రభుత్వ న్యాయవాదులు బగ్గి నరసింహరావు,షేక్ బాలి సైదా , న్యాయవాదులు పి.సి. హెచ్ వెంకట కోటయ్య, బి.ఎల్ చిన్నయ్య,చలువాది చిన సత్యనారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, బి.ఎల్ లక్ష్మీ కోటేశ్వరరావు, ఈ.ఏడుకొండలు,గంగూరి అజయ్ కుమార్,ఉడుముల విద్యా సాగర రెడ్డి, ఆకుల నాగార్జున, గంటా వెంకట శివ,పెండ్యాల భరత్ , మరికొందరు న్యాయవాదులతో పాటు యువ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# "వి.జి.ఆర్ డయాబెటిస్" వ్యాస రూప రచన పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ..



**(వి న్యూస్, కైకలూరు) :** స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో "వి.జి.ఆర్ డయాబెటిస్ ఎడ్యుకేషనల్ మరియు ఎవర్నెస్ చారిటబుల్ ట్రస్ట్" వారు నిర్వహించు ప్రపంచంలోనే అతిపెద్ద మధుమేహ వ్యాస రూప రచన పోటీలు నిర్వహించగా, కైకలూరు శ్రీ చైతన్య విద్యార్థులు 500 మంది పాల్గొన్నారు దీనిలో భాగంగా ప్రథమ స్థానం 8 మంది ద్వితీయ స్థానం 8 మంది తృతీయ స్థానం 8 మంది విద్యార్థులు ప్రశంస పత్రాలు,షీల్డ్ లు సాధించారు పాఠశాల ప్రిన్సిపాల్ డి.సురేంద్ర మాట్లాడుతూ మధుమేహం ఎదుర్కోవడం-రాకుండా జాగ్రత్త వహించడంపై అవగాహన కల్పించడానికి నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జ్ పార్థసారధి , రీజినల్ ఎకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్.ఉదయభాస్కర్ , పి.దానయ్య , డీన్ సిహెచ్.వెంకటేశ్వరరావు , సి.ఇంచార్జ్ నవీన్ కుమార్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ఆదుకోవడం సమాజం భాధ్యత - మాజీ రోటరీ గవర్నర్ వడ్లమాని రవి



**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** హనుమాన్ జంక్షన్ తాళ్ళమూడి లోని స్థానిక ఆశాజ్యోతి స్పెషల్ నీడ్స్ చిల్డ్రన్ హెూమ్ ను , రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ వడ్లమాని రవి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సంస్థ అధ్యక్షులు వెంకటస్వామి అధ్యక్షత వహించారు. సంస్థ కార్యదర్శి మాధవీలత స్వాగతం పలుకుతూ, తమ సంస్థ యొక్క ఆశయాలను వివరిస్తూ, గత 25 సంవత్సరాలుగా ఎదుర్కొన్న ఇబ్బందులను వివరించారు. దురదృష్ట వంతులైన మానసిక వికలాంగులను ఆదుకోవలసిన భాధ్యత సమాజం మీద ఉందని వడ్లమాని రవి అన్నారు. అంతర్జాతీయంగా రోటరీ, రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. ఆశా జ్యోతి హెూమ్ లో ఉంటున్న పిల్లలతో కొంత సమయం ఆయన గడిపారు. అవసరమైన పది మంది వికలాంగ అనాథలకు వీల్ చైర్స్ బహూకరించారు. భవిష్యత్ లో ఈ సంస్థకి తన సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ఒక సంవత్సర కాలం పిల్లలకు ఉచితంగా అవసరమైన మందులు అందించటానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఇలాంటి పిల్లలకు సేవ చేయడం చాలా కష్టం అయిన పని అని, అయినా ఇంత చక్కగా నడిపిస్తున్న ఆశా జ్యోతి కార్యదర్శి మాధవిలత ని ప్రత్యేకంగా అభినందించారు. గుంటూరు జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు రామచంద్ర రాజు మాట్లాడుతూ ఇలాంటి చక్కని సంస్థ నడుపుతున్న వారికి రెడ్ క్రాస్, రోటరీ తరుపున సహాయం అందిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఫ్లోరైడ్ పీడిత రోగులకు ఉచితంగా వీల్ చైర్స్ అందించే బృహత్తర కార్యక్రమం రోటరీ చేబట్టిందని అన్నారు. ఆశా జ్యోతి కార్యనిర్వహక సభ్యులు బి.వి.ఎస్. కుమార్ మాట్లాడుతూ రోటరీ అంతర్జాతీయ డైరెక్టర్ గా చేసిన వడ్లమాని రవి తమ హెూమ్ సందర్శించడం చాలా సంతోషించ దగ్గ విషయం అని, అందుకు రవి కి, రామచంద్ర రాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జనసేన పార్టీ కార్యాలయం పై పోలీసులు ముట్టడించటం అప్రజాస్వామ్యం జనసేన నాయకులు




**(వి న్యూస్ దాచేపల్లి):** దాచేపల్లి మండలంలో జనసేన పార్టీ కార్యాలయం పై పోలీసులు ముట్టడించడం అప్రజాస్వామ్యం అని గురజాల నియోజకవర్గ జనసేన నేతలు మండిపడ్డారు.పల్నాడు జిల్లా , దాచేపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో గురజాల నియోజకవర్గ జనసేన నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా పిడుగురాళ్ల మండల జనసేన నేత కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ విశాఖ ప్రోగ్రాం గురించి చర్చించుకుంటున్న జనసేన నేతలను పోలీసులు కార్యాలయంలోపలికి వచ్చి ముట్ట డించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు,మంత్రి అంబటి రాంబాబు కి, జనసేన నేతలు అంటే ఎందుకు భయపడుతున్నారు అని అన్నారు,ఇంకొక్కసారి పవన్ కళ్యాణ్ ని దత్తపుత్రుడు , ప్యాకేజీ స్టార్ అని మాట్లాడితే వైసీపీ నేతల అంతు చూస్తామని హెచ్చరించారు. కుప్పంలో జరిగిన సంఘటనపై చంద్రబాబు ను పరామర్శించడానికి పవన్ కళ్యాణ్ వెళ్తే ప్యాకేజీ అని మాట్లాడుతున్నారని ఆ ప్యాకేజీకి నువ్వు బ్రోకరేజ్ చేశావా అంబటి అని విమర్శించారు,సత్తెనపల్లిలో సెప్టిక్ ట్యాంకు ఘటణలో చనిపోయిన మృతుని కుటుంబం దగ్గర కమీషన్ అడిగిన నువ్వు పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ నాలుగు మండలాధ్యక్షులు జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిపై సమీక్ష సమావేశం

## - అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ కుమార్ ఎం పీడీవో జి కాశయ్య



**(వి న్యూస్.పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ పిడుగురాళ్ల మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ పథకం కింద సమీక్ష సమావేశం నిర్వహించామనీ ముఖ్యంగా సమీక్ష సమావేశంలో లేబర్ మోబిలేషన్ సెల్ఫ్ పెర్ఫార్మన్స్ ఉన్నాయో సమీక్ష సమావేశం పెట్టడం జరిగింది. కలెక్టర్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో 4250 మందిని పనిలోకి తీసుకోమని అందులో భాగంగా మంగళవారం పిడుగురాళ్ల మండలంలో 500 మంది పనికి వచ్చారని అందుకోసం మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించామని, ఫీల్డ్ అసిస్టెంట్లు , పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో, యు ఒ ఆర్ డి ఓ అందరమూ ఉన్నామనీ, మరలా బుధవారం మీరందరూ హాజరై 4250 టార్గెట్ కు గానూ బుధవారం ఉదయం పనిలోకి 2000 మందికి పైగా తీసుకువస్తామని ఎల్లుండికి మా టార్గెట్ పూర్తి చేస్తామని చెప్పటం జరిగింది. ప్రతి గ్రామంలో కూడా సోమవారం నుండి పనులు మొదలు పెట్టడం జరిగిందని, గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనిలో పనిచేయాలనుకుంటే సచివాలయం, పంచాయతీ ఆఫీసులో ఫీల్డ్ ఆఫీసర్లు ఉంటారని, ఇంకా ఏమన్నా పనులు చేయించుకోవాలనుకుంటే గ్రామపంచాయతీ ఆఫీసులో, సచివాలయం ఆఫీసులో అధికారులను సంప్రదించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి కాశయ్య,ఈ ఓ పి ఆర్ డి రవికుమార్, ఏపీవో బి బుచ్చిబాబు,యమ్ యన్ అర్ జీ యస్ సురేషు, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టలేరు: పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీను



**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు దియ్యా రామకృష్ణ ప్రసాద్ మైనార్టీ యువత నాయకులు షేక్ ఇంతియాజ్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు.డిసెంబర్ 31 రాత్రి చింతలపూడి బాబు అనే వ్యక్తి మద్యం సేవించి పదిమంది గుర్తు తెలియని దుండగులతో వచ్చి తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై నానా దుర్భాషలాడుతూ దాడికి తెగబడితే అక్కడ ఉన్న మా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎదుర్కోవడం జరిగింది. అక్కడే ఉన్న మా మాజీ శాసనసభలు యరపతినేని శ్రీనివాసరావు పై దాడికి పాల్పడతారేమోనని ఎదుర్కోవడం జరిగింది. అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ దేవాలయం లాంటి మా తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడికి వచ్చిన వారిని అరెస్టు చేయకుండా అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ మా తెలుగు యువత నాయకులు అరెస్టు చేయటం దారుణం. ఈ అక్రమ అరెస్టులతో తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తలక మనోధైర్యం దెబ్బ తీయాలని చూస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడిపోతారని అనుకోవద్దు. అక్రమ కేసులతో అక్రమ అరెస్టులతో భయభ్రాంతులను చెయ్యాలని చూస్తే ఇంకా ఉవ్వెత్తున ఎగసిపడతారే గాని భయపడి పారిపోరని ఈ విషయాన్ని పోలీసు వారు అధికార పార్టీ వారు గుర్తించుకోవాలని తెలియజేశారు. ఆరోజు దాడికి పాల్పడ్డ వారు వీడియో విడుదల చేస్తూ మేము కేసు పెట్టలేదు కేసు విత్ డ్రా చేసుకున్నామని ఒక వీడియో సోషల్ మీడియాలో రిలీజ్ చేసి ఈ అక్రమ అరెస్టులకు మాకు ఎటువంటి సంబంధం లేదు అని అన్నారు. తెలుగు యువత నాయకులు దియ్య రామకృష్ణ ప్రసాద్ ఇంతియాజ్ అరెస్టులు వెనక ఎవరున్నారు అన్న సందేహం కలుగుతుంది. ఇప్పటికైనా పోలీసులు స్పందించి నిజనిజాలు తేల్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను రాష్ట్ర పార్టీ కార్యదర్శి తురక వీరస్వామి పల్నాడు జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ గురజాల నియోజవర్గ అధికార ప్రతినిధి వడ్లవల్లి సాంబశివరావు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పణితి రవి కుమార్ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వహక కార్యదర్శి జొన్నలగడ్డ శీను పల్నాడు జిల్లా వడ్డెర సాధికారిక సమితి అధ్యక్షుడు వేముల ఆంజనేయులు గురజాల నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు నకరికంటి శివ పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి పట్టణ బీసీల అధ్యక్షులు వల్లపు రామకృష్ణ నాయకులు బోల్ల శ్రీను నల్లపాటి నెహ్రూ కుంచపు నాగలింగేశ్వరరావు రాష్ట్ర శాలివాహన సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ నడికుడి వెంకటేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

# అమ్మ సేవా నిలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు నిత్య అవసరాల పంపిణీ



**(వి న్యూస్,పొన్నూరు):** రోటరీ క్లబ్ పొన్నూరు వారు రోటరీ గవర్నర్ విజిట్ సందర్భంగా మంగళవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలోని అమ్మ సేవా నిలయం నందు అనాథలకు రోటరీ గవర్నర్ టి రాజశేఖర్ చేతుల మీదుగా రూ 10,000 విలువ కలిగిన నిత్య అవసరాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమాన్ని నడుపుతున్న ఆంటోనీ స్వామి ను ఆయన అభినందించారు. ఆయన చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రోటరీ విద్య వైద్యం పై అనేక రకాలుగా సేవలు అందిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్ష కార్యదర్శులు బి రామారావు ,శ్రీనివాసరావు సీనియర్ సభ్యులు పి రవీంద్రనాథ్, బి వీ చౌదరి, ఎన్ మేఘనాథ్, బాలకృష్ణ, ఎస్ రమేష్, వెలగా వెంకటేశ్వరరావు, తోట భాను, గోగినేని రాధాకృష్ణ, రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279